# ఎదురు తిరిగిన నమ్మకము

రచన :
శ్రీ భీశెట్టి రామకృష్ణ.

'అమ్మా ఇలా వస్తావా' అన్నాడు సోమేశ్వరరావు. 'ఏం బాబు' అంటూ పైకి వచ్చింది కామాక్షి.

తనకు చూపించిన పిల్ల బాగానే ఉంది. అడిగినంత కట్నము, స్కూటరు, ఒక ఉంగరము, కాని పెళ్ళికూతురుకు ఒక కన్ను మెల్ల స్వగతంలో అనుకొని సోమేశ్వరరావు పైకి-

'అమ్మా పిల్ల నాకు నచ్చలేదు, ఆ విషయమేదో నీవే వాళ్ళకు చెప్పు' అన్నాడు.

వీడికి ఈ జన్మలో పెళ్ళైనట్లే. ఎన్ని సంబంధాలు చూసినా వద్దు అంటున్నాడు వీడు చేసేది గుమాస్తా గిరి, ఇంతకన్నా మంచి సంబంధము తేవడమన్నది కల్ల. ఇలా సాగుతున్నాయి స్వగతంలో కామాక్షి ఆలోచనలు.

'మేము మా ఊరు వెళ్ళి ఆలోచించుకొని ఉత్తరము రాస్తాము అన్నగారు' అంది లోపలికెళ్ళి కామాక్షి పెళ్ళికూతురు తండ్రితో.

'అలాగే నమ్మా' అన్నాడు పెళ్ళికూతురు తండ్రి రామనాధము.

వచ్చింది సోమలింగ పాలెము. తన స్వంత ఊరు యలమంచిలి. ఆ ఊరికి ఉన్న బస్సు ఒక్కటే, అది ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు రాదో ఆ బస్సు డ్రైవరుకే అంతు బట్టదు. ఇక తనలాంటి ప్రయాణికులకు రిక్షాలే గతిఅని అనుకొని ఒక రిక్షా బేరమాడి తల్లిని కూర్చోపెట్టి తానుకూర్చున్నాడు సోమేశ్వరరావు.

* * *

ఇంటికెళ్ళి పడుకున్న సోమేశ్వరరావు తీవ్రముగా ఆలోచిస్తున్నాడు. పాపం రాజారావు తను ప్రాణ స్నేహితులు. ఒక కంచాన తినక పోయినా ఒక మంచము మీద పడుకున్నారు. ఆశయాలు ఒక్కటే ఆవసరాలు ఒక్కటిగా మారిపోయాయి, కలిసి చదువుకున్నది ఒక సంవత్సరమైనా ఎస్సెల్సీ ఇద్దరిది పూర్తి అయినది.

విధి విడదీయక పోయినా ప్రభుత్వము మాత్రము ఇద్దరిని విడదీసింది. రాజారావుని రాజమండ్రి వేసారు. తన్ను యలమంచిలి వేసారు. రాజారావు ఉద్యోగరీత్యా రాజమండ్రి వెళ్ళిన కొన్ని నెలలకు శుభలేఖ, శుభలేఖతో పాటు ఒక పర్సనల్ ఉత్తరము పంపాడు. ఉత్తరం సారాంశమిది-

ప్రియమైన స్నేహితుడుకు రాజారావు వ్రాయునది ఏమనగా, నీవు ఎప్పుడు అంటూ ఉండేవాడివి గుర్తుందా? ఏమని అంటే, రాజారావు! మన ఆశయాలు శిఖరాల మీద ఆవసరాలు బురదగుంటలో ఉండకూడదని మనిద్దరి ఆశయాలు ఒక్కటే కాబట్టి నీకు వ్రాస్తున్నాను. నేను కట్నం లేకుండ ఒక మెల్లకన్ను అమ్మాయిని వివాహమాడడానికి నిశ్చయించుకున్నాను నా నిర్ణయాన్ని నీవు కూడ సమర్థిస్తావని అనుకుంటున్నాను. బై ది బై వివాహము పదవ తారీఖున కాబట్టి నీవు ఎనిమిదవ తారీఖుకల్లా ఇక్కడ ఉండాలి. దగ్గిరుండి అన్ని ఏర్పాట్లు చూడవలసింది నీవే. నాకు నీకంటే ప్రాణస్నేహితుడు ఎవరున్నారు చెప్పు? అమ్మని అడిగినట్లు చెప్పు

పెళ్ళికి అమ్మని ఎలాగైన ఒప్పించి తీసుకొని రావాలి.

ఇట్లు,
రాజారావు, రాజమండ్రి.

ఆనాడు ఆ ఉత్తరము చదివి ఎంత సంతోషించాడు. ఆశయాలు వల్లించటానికే బాగుంటాయి. కాని ఆచరించేవారు బహు అరుదు. అలాంటిది ఆచరించే మిత్రుడు దొరకడము నా పూర్వజన్మ సుకృతమే నా అదృష్టము అనుకొని అనుకున్నట్లుగానే రాజమండ్రి వెళ్ళి దగ్గరుండి అన్ని ఏర్పాట్లుచేసి, మహావైభవముగా వివాహము జరిపించి పెళ్ళికి మూడు రోజులుండి, వధువరులకు చెప్పవలసినవి చెప్పి, యలమంచిలి వచ్చేశాడు సోమేశ్వరరావు

రాజారావుకి పెళ్ళైన తరువాత ఒక్కసారి మాత్రమే వెళ్ళాడు. వెళ్ళినపుడు చెప్పాడు 'సోమేశ్వరరావు నీకు మేనల్లుడు పుట్టబోతున్నాడురా' అని.

'కంగ్రాట్యులేషన్' చెప్పి ఒక పూట భోజనము చేసి వచ్చేశాడు సోమేశ్వరరావు.

మళ్ళి ఐదునెలలు తరువాత ఉత్తరము రాసాడు. ఉత్తర సారంశమిది.

ప్రియమైన స్నేహితుడు రాజారావుకు వ్రాయునది. నీకు మేనకోడలు పుట్టింది. ఖాళీ చూసుకొని చూడడానికి రావాలి.

ఇట్లు,
రాజారావు, రాజమండ్రి.

ఉత్తరము అందిన నాలుగు రోజులకు రాజమండ్రి వెళ్ళి పుట్టిన పిల్లను చూసేసరికి కాళ్ళలో వణుకు బయలుదేరి చేతిలో బట్టలు ప్యాకెట్టు జారిపోయింది. కారణము, తల్లికి ఒక కన్ను పూర్తిగా మెలకాక పోయినా పిల్లకు పూర్తిగా ఒక కన్ను మెల. ఈ పిల్లకు పెళ్ళి జరగటము సాధ్యమా! ఎవరో నూటికి ఇద్దరుంటారు రాజారావు లాంటివాళ్ళు. అయినా రాజారావు దురదృష్టవంతుడు ఆ పిల్లను చూసిన దగ్గిర నుంచి




మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసముగు, ఆకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారించుచున్నాము మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. 38. Phone No. : 265

ఆశయాలు అణగారి పోయాయి, సోమేశ్వర రావులో.

♦ ♦ ♦

ఏ పిల్లను చూసినా ఏ అవలక్షణములు ఉన్నాయేమో అని చూడడము మొదలు పెట్టాడు సోమలింగ సాలెము సంబంధము కాదనటానికి కారణము ఇదే. ఆపిల్లను పెళ్ళిచేసికొని, అవలక్షణాలున్న పిల్లలును కని వానితో జీవితాంతము తను బాధపడలేదు. దీనికంటే వివాహము చేసికొనక పోవటము మేలు. ఈ విధముగా ఆలోచిస్తూ నిద్రలోకి జారాడు సోమేశ్వర రావు

♦ ♦ ♦

ముఖ్యమంత్రి ఖండిపన విన్నట్లు సూర్యుడు దయంచేసి వచ్చేశాడు

'బాబు సూర్యం బాబయ్యవచ్చాడురా' అంది కామాక్షి.

అంతలో వెలుపలినుండి లోనికి వచ్చాడు సూర్యనారాయణ.

'బాగున్నావా బాబయ్యా' అన్నాడు సోమేశ్వరరావు

ఆఁ బాగానే ఉన్నా బాబు అనకాపల్లిలో ఒకపిల్ల ఉంది బాబు అవిషయము మాట్లాడదామని వచ్చాను' అన్నాడు సూర్యనారాయణ

'అయితే ఆలస్యమెందుకు రేపే వెళదాము' అన్నాడు సోమేశ్వరరావు

అనకాపల్లి వెళ్ళడము పిల్లలో ఏ అవలక్షణములు లేక పోవడమువలన పిల్ల నచ్చడము, కామాక్షి అడిగిన కట్నము వాళ్ళు ఇవ్వడానికి ఒప్పుకోవడము, సంబంధము ఖాయమవడము ఆ సమయములోనే జరిగిపోయాయి. ముహూర్తాలు కూడ నిర్ణయించి కొని యలమంచిలి వచ్చేశారు సోమేశ్వరరావు వాళ్ళు.

తన పెళ్ళికి రమ్మని రాజారావు కుటుంబానికి ఉత్తరము రాసాడు సోమేశ్వరరావు

రాజారావు కుటుంబము అంతా వచ్చి దగ్గిరుండి అన్ని ఏర్పాట్లు చేసారు. అనుకున్నంత ఘనంగా జరిగిపోయింది సోమేశ్వరరావు పెళ్ళి

మూడు రోజులుండి రాజారావు దంపతులు, సోమేశ్వరరావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజెప్పి వారిచ్చిన దుస్తులు అందుకొని రాజమండ్రి వెళ్ళిపోయారు

సోమేశ్వరరావు జీవితము నెలకు నాలుగు ఫస్టు తారీఖులలాగే గడిచిపోతుంది. పెళ్ళైన నాలుగు నెలలకే సోమేశ్వరరావు భార్య నెల తప్పింది. కామాక్షి ఆర్భాటానికి అంతే లేదు, సోమేశ్వరరావు అనుకుంటున్నాడు ఇలా— 'నా భార్య ఏమి అనాకారి కాదు అవలక్షణములు కలది కాదు. ఇక సందేహము లేదు, పుట్టే బిడ్డ సక్రమముగా, ఆరోగ్యముగా పుడదాడు' అని.

సోమేశ్వరరావు భార్య ప్రసవించింది. ఆ పిల్లాడు రంగు నలుపు, చేతులూ, కాళ్ళూ సన్నంగా పుడకల్లా ఉంటాయి. దేహము గాలిలేని తిత్తిలా వ్రేళ్ళాడుతుంది తల కాటికాయంత ఉంటుంది ఆ తలకు తగ్గట్టు మిడిగుడ్లూ, తీరు తెన్నూ లేని ముక్కూ— నోరు...

పుట్టుకతోనే హైడ్రోసిఫాలిస్ డిసీజ్ ను మోసుకొచ్చిన తనయుణ్ణి చూసి, తన నమ్మకము ఎదురు తిరిగి నందుకు కూలబడ్డాడు సోమేశ్వరరావు ఇదే విధిలాసం!

★